# ఎలగందల్ టైమ్స్

సంపుటి: 03
సంచిక: 353

ప్రతి అక్షరం ప్రజల కోసం..

తెలుగు దినపత్రిక | కరీంనగర్ | గురువారం 16, జూలై 2026


## యువత కోసం పటేల్ జెన్-జెడ్

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం సందర్భంగా మున్నూరుకాపు యువతకు ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు, మార్గదర్శకత్వం, ఆన్‌లైన్ శిక్షణ, అధ్యయన సామగ్రి అందించే లక్ష్యంతో 'పటేల్ జెన్-జెడ్' డిజిటల్ వేదికను ప్రారంభించారు. వెబ్‌సైట్‌ను ప్రముఖ పారిశ్రామికవేత్త రజనీకాంత్ సంగాని ఆవిష్కరించగా, మొబైల్ అనువర్తనం, మిస్డ్ కాల్ నమోదు కార్యక్రమాన్ని రుద్ర సంతోష్ కుమార్ ప్రారంభించారు. త్వరలో ప్రతిభా పరీక్ష నిర్వహించి ఎంపికైన విద్యార్థులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఉచిత ఆన్‌లైన్ శిక్షణ అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ చక్రవర్తి, శ్రీనివాస్ గజ్జల, శశాంక్ పసుపులేటి, మహేష్, సతీష్ బాబు దేగల, రవి పటేల్ తదితరులు పాల్గొన్నారు.





2



# సర్‌ను నిర్లక్ష్యం చేస్తే ఓటు గల్లంతు

## ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటరికి బాధ్యత — కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)

ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (సర్) ప్రక్రియను ప్రతి ఓటరు అత్యంత బాధ్యతగా తీసుకోవాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. ఓటర్ గుర్తింపు కార్డు చేతిలో ఉండటం మాత్రమే సరిపోదని, ఓటరు జాబితాలో పేరు నమోదు కావడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. సర్ ప్రక్రియను నిర్లక్ష్యం చేస్తే ఎన్నికల రోజు పోలింగ్ కేంద్రానికి వెళ్లిన తర్వాత ఓటు లేకపోవచ్చని హెచ్చరించారు. కరీంనగర్ పర్యటన సందర్భంగా బండి సంజయ్ స్వయంగా ఎన్యుమరేషన్ దరఖాస్తును నింపి చైతన్యపురిలోని సాధన పాఠశాలలో ఏర్పాటు చేసిన బీఎల్ఓ కేంద్రంలో సమర్పించారు. అనంతరం అధికారులతో మాట్లాడి సర్ ప్రక్రియ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు దాదాపు సగం మంది మాత్రమే ఎన్యుమరేషన్ దరఖాస్తులు సమర్పించినట్లు అధికారులు వివరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన బండి సంజయ్, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైన రాజ్యాంగబద్ధ హక్కు అని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజల తరఫున మాట్లాడే శక్తిని కల్పించేది ఓటేనని, ఆ హక్కును నిర్లక్ష్యం చేయడం అంటే ప్రజాస్వామ్యంలో తన స్వరాన్నే బలహీనపరచుకోవడమేనని అన్నారు. గడువు చివరి రోజు వరకు వేచి చూడకుండా వెంటనే దరఖాస్తు ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు.

### హిందూ ఓటర్లు అప్రమత్తంగా ఉండాలి

కొన్ని ప్రాంతాల్లో సర్ ప్రక్రియ పేరుతో హిందూ ఓటర్ల పేర్లను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని బండి సంజయ్ ఆరోపించారు. ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ ఆరోపణలకు సంబంధించి సంబంధిత అధికారులు లేదా రాష్ట్ర ప్రభుత్వం స్పందించాల్సి ఉంది. ఈ నెల 24వ తేదీలోగా ఎన్యుమరేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కేంద్ర మంత్రి మరోసారి విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యంలో నాయకుల కంటే ఓటరే అత్యంత శక్తివంతుడని, రాష్ట్రం, దేశ భవిష్యత్తును నిర్ణయించేది ఓటరేనని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ తమ ఓటును కాపాడుకోవడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. సర్ ప్రక్రియను రాజకీయ కోణంలో చూడకూడదని, ఇది ప్రజాస్వామ్య పరిరక్షణకు సంబంధించిన కార్యక్రమమని ఆయన వ్యాఖ్యానించారు. ప్రతి ఓటరు తన వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా జాగ్రత్త పడితేనే ఎన్నికల వ్యవస్థ మరింత బలపడుతుందని చెప్పారు. ఎన్నికల రోజు ఓటు లేకపోవడం వల్ల కలిగే ఇబ్బందులను ముందుగానే నివారించేందుకు సర్ ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని సూచించారు.



3

## రాష్ట్ర పోలీస్ క్రీడల్లో కరీంనగర్ కమిషనరేట్ సత్తా

### 11 పతకాలతో జోన్-3లో అగ్రస్థానం

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** 5వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ క్రీడలు-స్పోర్ట్స్ మీట్‌లో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన అధికారులు, సిబ్బంది విశేష ప్రతిభ కనబరిచి మొత్తం 11 పతకాలు సాధించి జోన్-3లో అగ్రస్థానాన్ని దక్కించుకున్నారు. ఇందులో 2 స్వర్ణ, 4 రజత, 5 కాంస్య పతకాలు సాధించి కమిషనరేట్‌కు గౌరవాన్ని తీసుకొచ్చారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్ పతక విజేతలను అభినందించారు. విధి నిర్వహణతో పాటు క్రీడల్లోనూ రాణించడం ప్రతి పోలీసు సిబ్బందికి ఆదర్శమని పేర్కొన్నారు. క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, నిరంతర సాధనతోనే ఈ విజయాలు సాధ్యమవుతాయని అన్నారు.

# సర్‌ను నిర్లక్ష్యం చేస్తే ఓటు గల్లంతు



- **ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటరికి బాధ్యత**
- **కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి సంజయ్**

**(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)**

ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (సర్) ప్రక్రియను ప్రతి ఓటరు అత్యంత బాధ్యతగా తీసుకోవాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. ఓటర్ గుర్తింపు కార్డు చేతిలో ఉండటం మాత్రమే సరిపోదని, ఓటరు జాబితాలో పేరు నమోదు కావడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. సర్ ప్రక్రియను నిర్లక్ష్యం చేస్తే ఎన్నికల రోజు పోలింగ్ కేంద్రానికి వెళ్లిన తర్వాత ఓటు లేకపోవచ్చని హెచ్చరించారు. కరీంనగర్ పర్యటన సందర్భంగా బండి సంజయ్ స్వయంగా ఎన్యుమరేషన్ దరఖాస్తును నింపి చైతన్యపురిలోని సాధన పాఠశాలలో ఏర్పాటు చేసిన బీఎల్ఓ కేంద్రంలో సమర్పించారు. అనంతరం అధికారులతో మాట్లాడి సర్ ప్రక్రియ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు దాదాపు సగం మంది మాత్రమే ఎన్యుమరేషన్ దరఖాస్తులు సమర్పించినట్లు అధికారులు వివరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన బండి సంజయ్, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైన రాజ్యాంగబద్ధ హక్కు అని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజల తరఫున మాట్లాడే శక్తిని కల్పించేది ఓటేనని, ఆ హక్కును నిర్లక్ష్యం చేయడం అంటే ప్రజాస్వామ్యంలో తన స్వరాన్నే బలహీనపరచుకోవడమేనని అన్నారు. గడువు చివరి రోజు వరకు వేచి చూడకుండా వెంటనే దరఖాస్తు ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు.

### ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలి..

యువతకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేసిన ఆయన, సామాజిక మాధ్యమాల్లో రాజకీయాలపై స్పందించడం మాత్రమే కాకుండా, ముందుగా తమ ఓటు నమోదు స్థితిని పరిశీలించాలని సూచించారు. కుటుంబ సభ్యులందరి పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయో లేదో ధృవీకరించుకోవాలని, ప్రతి యువకుడు తన కుటుంబంలో ఒక్క ఓటు కూడా కోల్పోకుండా చూడాలని పిలుపునిచ్చారు.ఓటు అనేది కేవలం ఎన్నికల్లో వేయడానికి ఉపయోగించే హక్కు మాత్రమే కాదని, ప్రభుత్వాలను ప్రశ్నించే ప్రజాస్వామ్య బలమని బండి సంజయ్ పేర్కొన్నారు. ఐదేళ్లకు ఒకసారి నాయకులను ప్రజల ముందుకు తీసుకువచ్చేది ఓటేనని, అలాంటి హక్కును నిర్లక్ష్యంతో కోల్పోవద్దని అన్నారు. బీఎల్ఓలు ఇంటికి వచ్చినప్పుడు పూర్తి సహకారం అందించి, అవసరమైన వివరాలను పరిశీలించి గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని కోరారు.

### ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం..

సర్ ప్రక్రియను రాజకీయ కోణంలో చూడకూడదని, ఇది ప్రజాస్వామ్య పరిరక్షణకు సంబంధించిన కార్యక్రమమని ఆయన వ్యాఖ్యానించారు. ప్రతి ఓటరు తన వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా జాగ్రత్త పడితేనే ఎన్నికల వ్యవస్థ మరింత బలపడుతుందని చెప్పారు. ఎన్నికల రోజు ఓటు లేకపోవడం వల్ల కలిగే ఇబ్బందులను ముందుగానే నివారించేందుకు సర్ ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని సూచించారు.

### హిందూ ఓటర్లు అప్రమత్తంగా ఉండాలి

కొన్ని ప్రాంతాల్లో సర్ ప్రక్రియ పేరుతో హిందూ ఓటర్ల పేర్లను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని బండి సంజయ్ ఆరోపించారు. ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ ఆరోపణలకు సంబంధించి సంబంధిత అధికారులు లేదా రాష్ట్ర ప్రభుత్వం స్పందించాల్సి ఉంది. ఈ నెల 24వ తేదీలోగా ఎన్యుమరేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కేంద్ర మంత్రి మరోసారి విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యంలో నాయకుల కంటే ఓటరే అత్యంత శక్తివంతుడని, రాష్ట్రం, దేశ భవిష్యత్తును నిర్ణయించేది ఓటరేనని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ తమ ఓటును కాపాడుకోవడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.



## 3 నెలల్లో యూసీఎఫ్ పనులు షురూ

- **రూ.840 కోట్లతో కరీంనగర్‌ను సుందరంగా తీర్చిదిద్దుతాం**
- **అభివృద్ధిలో కరీంనగర్ పార్లమెంట్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా**
- **కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి సంజయ్**

రాబోయే 3 నెలల్లో అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యూసీఎఫ్) స్కీం కింద కేంద్రం మంజూరు చేసిన రూ. 840 కోట్ల నిధులతో కరీంనగర్‌ను సుందరంగా తీర్చిదిద్దే పనులన ప్రారంభిస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. ఆయా నిధులతో కరీంనగర్ లో మోడల్ రోడ్లను నిర్మించడంతోపాటు స్కై వాక్‌లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మిస్తామని పేర్కొన్నారు. కరీంనగర్ శివారు ప్రాంతాల్లోని గల్లీగల్లీలో సీసీ రోడ్లను నిర్మిస్తామని స్పష్టం చేశారు. కరీంనగర్ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, స్థానిక కార్పొరేటర్లతో కలిసి 47వ డివిజన్ లోని రాంనగర్ సిద్దార్థ స్కూల్ సమీపంలో రూ. 50 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు, డ్రెయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం 62వ డివిజన్ శ్రీరామ బుక్ స్టాల్ లేన్ నుండి మోర్ సూపర్ మార్కెట్ వరకు రూ. 98 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు, డ్రెయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానికులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి(యూఐడీఎఫ్) కింద కేంద్ర ప్రభుత్వం కరీంనగర్ కు మంజూరు చేసిన రూ. 50 కోట్ల యూఐడీఎఫ్ నిధులతో అభివృద్ధి పనులకు ఈరోజు మేయర్, డిప్యూటీ మేయర్, స్థానిక కార్పొరేటర్లతో కలిసి శ్రీకారం చుట్టడం ఆనందంగా ఉంది. మరో 3 నెలల్లో అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యూసీఎఫ్) స్కీం కింద కేంద్రం ఇచ్చిన రూ. 840 కోట్ల నిధులతో కరీంనగర్ ను సుందరంగా తీర్చిదిద్దే పనులను కూడా ప్రారంభించబోతున్నాం. ఇచ్చిన మాట ప్రకారం ...కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అందించిన 100 రోజుల్లోనే యూడీఎఫ్ నిధులను తీసుకొచ్చిన. మాపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం... సమస్యల్లేని డివిజన్ గా తీర్చిదిద్దుతా. దేశవ్యాప్తంగా 17 ప్రాజెక్టులకు మాత్రమే యూసీఎఫ్ ఫండ్ ఇస్తే... ఆ జాబితాలో కరీంనగర్ కూడా చేరింది. ఇప్పటికే స్మార్ట్ సిటీ కింద 900 కోట్ల రూపాయల నిధులను తీసుకొచ్చి కరీంనగర్ ను స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దినం. ఇవిగాకుండా అమ్రుత్ 1, 2 కింద 279 కోట్ల రూపాయలు ఖర్చు చేసినం. అట్లాగే అర్బన్ డెవలెప్‌మెంట్ ఫండ్ కింద రూ. 50 కోట్లు వచ్చినయ్. వాటితో గల్లీల్లో రోడ్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినం. తీగలగుట్టపల్లి ఆర్వోబీ నిర్మాణం కోసం కేంద్రమే పూర్తిగా 156 కోట్లను మంజూరు చేసింది. శరవేగంగా పనులు జరుగుతున్నాయి. తాజాగా 840 కోట్ల యూసీఎఫ్ నిధులతో కరీంనగర్ కార్పొరేషన్ రూపురేఖలే మారబోతున్నాయి. కరీంనగర్ లో మోడల్ రోడ్లను నిర్మిస్తాం. స్కై వాక్ లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మిస్తాం, నాన్ మోటరైజ్డ్ ట్రాన్స్ పోర్ట్ (మోటార్, ఇంధనం ఉపయోగించే రవాణా వాహనాలు) వాహనాలను అందుబాటులోకి తీసుకొస్తాం. యూసీఎఫ్ నిధులతో కరీంనగర్ లో పార్కింగ్ సమస్య లేకుండా రూ. 25 కోట్లతో శాశ్వత పరిష్కార పనులకు శ్రీకారం చుట్టినం. రాజకీయాలకు అతీతంగా అందరి సహకారంతో కరీంనగర్ ను అభివృద్ధి చేస్తున్నా. ఇక కరీంనగర్ పార్లమెంట్ విషయానికొస్తే... ఎంపీగా ఎన్నికైనప్పటి నుండి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ. 22 వేల కోట్లు తీసుకొచ్చిన. రోడ్ల నిర్మాణం కోసమే రూ. 10 వేల కోట్లు ఖర్చు చేస్తున్నం అని తెలిపారు.

## బీటెక్ విద్యార్థులకు ఆఫర్లపై చర్యలు తీసుకోవాలి

**ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్ జిల్లాలోని జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాలలో 2026-27 విద్యాసంవత్సరం నూతనంగా చేరే బీటెక్ విద్యార్థులకు సంవత్సరానికి 18000, నాలుగు సంవత్సరాలకు 72,000 స్కాలర్షిప్ ఆఫర్లు చెక్ ఇస్తూ విద్య వ్యాపారం చేస్తన్నారని వెంటనే జ్యోతిష్మతి కళాశాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ హైదరాబాద్‌లోని ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణ రెడ్డికి ఏఐఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మచ్చ రమేష్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో కళాశాల వారు ఎప్ సెట్ ద్వారా 2026-27 సంవత్సరానికి కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం ఏ గ్రూపులో అయినా చేరితే శాలిని విద్యాసంస్థల ట్రస్ట్ ద్వారా అడ్మిషన్ తీసుకున్నాక వెంటనే పది నిమిషాలలో సంవత్సరానికి 18000 చొప్పున నాలుగు సంవత్సరాలు కలిపి 72,000 ఇవ్వబడునంటూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇలా బహిరంగంగా ఆఫర్ల పేరుతో ముందు చెక్కులు ఇచ్చి అడ్మిషన్లు చేపిస్తూ కళాశాల చేరిన తర్వాత ఫీజులో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు. ఇలా ఆఫర్లతో విద్యార్థులకు చెక్కులు ఇచ్చే బదులు ఆ కళాశాలలో ఉన్నత విద్యాశాఖ నిర్ణయించిన ఫీజులను తగ్గించి ఫీజులు వసూలు చేయాలి. కానీ ఇలా ఆఫర్లతో చెక్కులు ఇవ్వడం విద్యా వ్యాపారం చేయడమేనని



ప్రశ్నించారు. ఫీజుల వసూళ్లపై విచారణ జరిపించాలని, అడ్మిషన్ ఆఫర్లు ఇస్తున్న పై కళాశాలపై చర్యలు తీసుకోవాలనీ రమేష్ డిమాండ్ చేశారు.

# రాష్ట్ర పోలీస్ క్రీడల్లో కరీంనగర్ కమిషనరేట్ సత్తా

**11 పతకాలతో జోన్-3లో అగ్రస్థానం**



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** 5వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ క్రీడలు-స్పోర్ట్స్ మీట్‌లో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన అధికారులు, సిబ్బంది విశేష ప్రతిభ కనబరిచి మొత్తం 11 పతకాలు సాధించి జోన్-3లో అగ్రస్థానాన్ని దక్కించుకున్నారు. ఇందులో 2 స్వర్ణ, 4 రజత, 5 కాంస్య పతకాలు సాధించి కమిషనరేట్‌కు గౌరవాన్ని తీసుకొచ్చారు. బాడీ బిల్డింగ్ 90 కిలోల విభాగంలో పి. రాజు స్వర్ణ పతకం, యోగా విభాగంలో ఎ. శంకర్ స్వర్ణ పతకం సాధించారు. ఎస్. నరేందర్, ఎం.డి. వహాజుద్దీన్, వి. సాయి మాధవ్, ఎ. స్వప్న రజత పతకాలు గెలుచుకోగా, వి. సాయి మాధవ్ బాక్సింగ్‌లో, జె. శ్రీనివాస్ జూడోలో, ఎం. అరుణ బాక్సింగ్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ విభాగాల్లో మొత్తం మూడు కాంస్య పతకాలు సాధించి ప్రతిభ చాటారు. జోన్-3 పతకాల పట్టికలో కరీంనగర్ కమిషనరేట్ 11 పతకాలతో తొలి స్థానంలో నిలవగా, సిద్ధిపేట కమిషనరేట్ 5, రాజన్న సిరిసిల్ల 3, కామారెడ్డి 2, మెదక్ 2 పతకాలతో తరువాతి స్థానాల్లో నిలిచాయి. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్ పతక విజేతలను అభినందించారు. విధి నిర్వహణతో పాటు క్రీడల్లోనూ రాణించడం ప్రతి పోలీసు సిబ్బందికి ఆదర్శమని పేర్కొన్నారు. క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, నిరంతర సాధనతోనే ఈ విజయాలు సాధ్యమవుతాయని అన్నారు. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో మరింత ప్రతిభ కనబర్చి కమిషనరేట్‌కు మరిన్ని విజయాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే పోలీసు సిబ్బంది ఆరోగ్యవంతంగా, దృఢంగా ఉండేందుకు ఇటువంటి క్రీడా పోటీలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.

# తెలంగాణ అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

- **తిమ్మాపూర్ అభివృద్ధి కోసం బీజేపీ కార్యాచరణ**
- **బిజెపి నేతలు రంగు భాస్కరాచారి, నాగేశ్వర్ రెడ్డి**



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ఎన్నికల ముందు ఆరు గ్యారంటీలు, 420 హామీలతో ప్రజలను మభ్యపెట్టిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్లయినా వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని, బీఆర్ఎస్ లాగే కాంగ్రెస్ కూడా ప్రజలను వంచించే ఎజెండాతో పాలన సాగిస్తోందని, రెండు పార్టీలు ఒక్కటేనని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి ఘాటుగా విమర్శించారు. భారతీయ జనతా పార్టీ తిమ్మాపూర్ మండల శాఖ అధ్యక్షులు చింతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం కొత్తపల్లిలోని సాయిరాం గార్డెన్లో మండల కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రంగు భాస్కరాచారి, ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండ గట్టడానికి, పోరాటానికి సిద్ధం కావాలన్నారు. తిమ్మాపూర్ మండలంలోనిఅన్ని గ్రామాల్లో శాశ్వత ప్రాతిపదికన పంట కొనుగోలు కేంద్రాలను, అత్యాధునిక వసతులతో కూడిన మార్కెట్ యార్డును మండల కేంద్రంలో ఏర్పాటు కూరగాయల సాగులో కోతుల బెడదను నివారించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలి. రైతులకు అవసరమైన ప్రోత్సాహకాలు, సబ్సిడీలను అందించాలి. ఎల్ఎండి పరిధిలోని ఫిలిగ్రీ ట్రైనింగ్ సెంటర్ ను వెంటనే వినియోగంలోకి తెచ్చి, కళాకారులకు ఉపాధి కల్పించాలి. సామాన్యులకు ఇసుక అందుబాటులో ఉండేలా, పారదర్శకమైన ఇసుక పాలసీని తీసుకురావాలి. మండలంలోని అవసరాలకు రూ.1000 ధరకే ఇసుకను అందించాలి. ఎల్ఎండి కాలనీ సమీపంలో ఫిష్ మార్కెట్, చేపల నిల్వ కోసం కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలి.ఎల్ఎండి కాలనీ పరిధిలోని ప్రభుత్వ భూమిని నిరుపేదలకు కేటాయించి, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించాలన్నారు. సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, మాజీ మండలాధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి, జిల్లా ఈసీ మెంబర్ సంపత్, మండల ప్రధాన కార్యదర్శి జి.తిరుపతిరెడ్డి, గొల్లపల్లి సర్పంచ్ సౌజన్య కిషోర్, బీజేవైఎం మండల అధ్యక్షులు గడ్డం అరుణ్ , ఎలుకపల్లి స్వామి, పటాకుల చోక్కయ్య, బుర్ర శ్రీనివాస్ గౌడ్, జాడి రాజు, బోనాల మోహన్, ఓదెలు, కిన్నెర అనిల్, చింతం లక్ష్మణ్, ప్రదీప్ రెడ్డి, కన్నంసాయి కృష్ణ, అజయ్, ప్రేమ్ చంద్, రాఘవరెడ్డి, రామిడిమహేందర్ రెడ్డి, శ్రీను, సుగుణాకర్, ఓంకార్ , వెంకటేష్ , రాజు జక్కోజు అనిల్, సంపత్ , రాజు లతోపాటు బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం బిజెపి నాయకుడు దరిపెల్లి సతీష్ కుమారుడు అజయ్ ఇటీవల మృత్యువాత చెందిన నేపథ్యంలో తిమ్మాపూర్ మండల బిజెపి నేతలు పరామర్శించారు.

# చిన్న రైస్ మిల్లర్ల సమస్యలపై టీఆర్ఎస్ ఫోకస్

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** రాష్ట్రంలో రైస్ మిల్లింగ్ రంగం మరోసారి రాజకీయ చర్చకు కేంద్రంగా మారింది. ముఖ్యంగా పరిమిత పెట్టుబడులతో నడుస్తున్న చిన్న రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న ఆర్థిక, పరిపాలనా సమస్యలను తెలంగాణ రక్షణ సేన ప్రధాన అజెండాగా తీసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. హైదరాబాద్‌లో రా రైస్ మిల్లర్ల ప్రతినిధులతో సమావేశమైన తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత, రైతుల నుంచి ధాన్యం కొనుగోలు విధానం నుంచి నిల్వ బియ్యం విక్రయం వరకు అనేక అంశాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ చిన్న మిల్లర్లకు తమ పార్టీ అండగా ఉంటుందని ప్రకటించారు. రాష్ట్రంలో పెద్ద రైస్ మిల్లర్లు, చిన్న రైస్ మిల్లర్ల మధ్య ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంలో సమానత్వం కనిపించడం లేదని కవిత ఆరోపించారు. ప్రభుత్వానికి భారీ మొత్తంలో బకాయిలు ఉన్న పెద్ద మిల్లర్లపై చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం చూపుతున్న ప్రభుత్వం, పరిమిత బకాయిలు ఉన్న చిన్న మిల్లర్లపై మాత్రం విచారణలు, కేసులు, అరెస్టులతో ఒత్తిడి తెస్తోందని ఆమె అన్నారు. దీని వల్ల కుటుంబ ఆధారిత చిన్న రైస్ మిల్లులు మనుగడ కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోందని అభిప్రాయపడ్డారు. ధాన్యం కొనుగోలు సమయంలో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను కూడా కవిత ప్రస్తావించారు. తరుగు పేరుతో రైతులకు నష్టం జరిగిందని, కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత లోపించిందని ఆమె ఆరోపించారు.



చిన్న రైస్ మిల్లర్లకు ఒకసారి ప్రత్యేక సెటిల్‌మెంట్ పథకం అమలు చేసి బకాయిల సమస్యను పరిష్కరించాలని, పెద్ద మిల్లర్లకు లభిస్తున్న అవకాశాలను చిన్న మిల్లర్లకూ సమానంగా కల్పించాలని తెలంగాణ రక్షణ సేన డిమాండ్ చేసింది. చిన్న రైస్ మిల్లర్ల సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యక్రమాలు చేపట్టేందుకు కూడా తెలంగాణ రక్షణ సేన సిద్ధంగా ఉందని ఆమె స్పష్టం చేశారు.



## చిలుక నరేందర్‌కు జాతీయ అవార్డు

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** మానకొండూర్ మండలం సదాశివపల్లి 7వ డివిజన్ అల్లు శిరీష్ డిస్టిక్ ప్రెసిడెంట్ కరీంనగర్ చిలుక నరేందర్ చెందిన హైదరాబాదేలోని సుందరయ్య విజ్ఞాన కళా క్షేత్రంలో బుధవారం జరిగిన ఘన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి డా.తాటికొండ రాజయ్య చేతుల మీదుగా అల్లు శిరీష్ డిస్టిక్ ప్రెసిడెంట్ కరీంనగర్ చిలుక నరేందర్‌కు డా.బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు-2026 ప్రదానం చేశారు. జన సాహిత్య అకాడమీ ఆధ్యర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సమాజ సేవ ఆపదలో ఉన్న వారికి 26 రక్తదానం, ప్లేట్లెట్లు ఇచ్చాడు. అవార్డు రావడం పట్ల గ్రామ ప్రజలు,స్నేహితులు,చిలుక నరేందర్ కు అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు.



## 22వ డివిజన్‌లో మొక్కల పంపిణీ

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** వనమహోత్సవం సందర్భంగా కరీంనగర్ నగరంలోని 22వ డివిజన్ హిందూపురి కాలనీ సమీపంలో స్థానిక కార్పొరేటర్ బండ రమణ రెడ్డి గారు, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ గారి అధ్యక్షతన డివిజన్ ప్రజలకు ఉచిత మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ గారు కాలనీ వాసులతో కలిసి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. నగరాన్ని మరింత పచ్చదనంతో తీర్చిదిద్దేందుకు ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హిందూపురి కాలనీ కమిటీ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, కార్యదర్శి మహేందర్, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ వాసులు, డివిజన్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సహకార వ్యవస్థ బలోపేతం సర్కార్ లక్ష్యం..

**సహకార సంఘ నూతన భవనం ప్రారంభోత్సవంలో కవ్వంపల్లి**



**కరీంనగర్, జూలై 15 (ఎలగందల్ టైమ్స్):** రైతులకు మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో సహకార వ్యవస్థ బలోపేతానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బెజ్జంకి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రాథమికవ్యవసాయ పరపతి సంఘం (పీఏసీఎస్) భవనాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, గ్రామీణ ప్రాంతాల్లో సహకార వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నదని చెప్పారు. రైతులకు మెరుగైన సేవలు అందించడంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. నూతన భవనం ద్వారా రైతులకు ఒకే చోట రుణాలు, వ్యవసాయ సంబంధిత సేవలు, సంక్షేమ పథకాల అమలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. రైతులు సహకారసంఘాల సేవలను సద్వినియోగం చేసుకుని వ్యవసాయాభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అనంతరం భవనంలోని కార్యాలయ గదులను పరిశీలించి, అధికారులు రైతులకు పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ తన్నీరు శరత్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, జిల్లా పార్టీ కార్యదర్శి అక్కరవేణి పోచయ్య ముదిరాజ్ తదితరులతోపాటు సహకార సంఘ డైరెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అద్వాన్నంగా ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తున్నదని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. బుధవారం బెజ్జంకి మండల పరిషత్ సమావేశ మందిరంలో ఆయన వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్వాకం వల్ల రాష్ట ఖజానా ఖాళీ అయ్యిందని, ఆర్థికపరమైన సమస్యలు ఉన్నప్పటకీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నదని చెప్పారు. అన్నివర్గాల ప్రజలకు మేలు చేకూర్చేందుకు కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండ నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, పార్టీ జిల్లా కార్యదర్శి అక్కరవేణి పోచయ్య ముదిరాజ్, మండల పార్టీ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్ తోపాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాల తనిఖీ

బెజ్జంకి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను మానకొండూర్ ఎమ్మెల్య డాక్టర్ కవ్వంపల్లి సత్యారాయణ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. వంట గది శుభ్రత, వంటల్లో శుచి గురించి వంటవాళ్లను అడిగి తెలుసుకోవడమే కాకుండా తగు సూచనలు చేశారు.

## సీసీ రోడ్డు పనులకు భూమిపూజ

బెజ్జంకి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం భూమిపూజ చేశారు. అంతకు ముందు ఆయన ముత్తన్నపేట గ్రామంలో నిర్మించతలపెట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు.

## పరామర్శ

బెజ్జంకి మండల కేంద్రంలో ఇటీవల మరణించిన జంగిటి రాజయ్య కుటుంబ సభ్యులను మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించి ఓదార్చారు.

# గామ పంచాయతీ ల కరెంట్ బిల్లులు ప్రభుత్వమే చెల్లించాలి

**అంతకపేట సర్పంచ్ కొయ్యడ సృజన్ కుమార్**



**కరీంనగర్, జూలై 15 (ఎలగందల్ టైమ్స్):** గత రెండు సంవత్సరాలకు సంబిందించిన గ్రామ పంచాయతీల కరెంట్ బిల్లులు 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి చెల్లించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం సరికాదని రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని సృజన్‌కుమార్ డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ఒక్కపైసా కూడా నిధులు కేటాయించ కుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, ఇప్పుడు కేంద్రం నుండి గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నుండి వచ్చిన నిధులు గత సర్పంచ్‌ల, కార్యదర్శుల పెండింగ్ బిల్లులు చెల్లించడానికి సరిపోవడం లేదని, గ్రామ పరి పాలనకు ఇబ్బందిగా మారిందని ఈ పరిస్థితుల్లో స్పెషల్ ఆఫీసర్ల పాలనలో పెండింగ్‌లో ఉన్న కరెంట్ బిల్లులను మమ్మల్ని కట్టుమనడమంటే పాలనకు ఇబ్బంది కలిగించడమే నని, ఒక్కో గ్రామ పంచాయతీకి 40నుండి50 లక్షల వరకు కరెంట్ బిల్లులు వచ్చాయని ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా గృహాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్న ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు కూడా ఉచిత విద్యుత్ అందించాలని సృజన్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

**రూ.11,300 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్**

# బకాయిలను వెంటనే విడుదల చేయాలి

**: దొగ్గలి శ్రీధర్**



**కరీంనగర్, జూలై 15 (ఎలగందల్ టైమ్స్):** రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లోఉన్న రూ.11,300కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తెలంగాణ ప్రభుత్వం తక్షణమే విడుదల చేసి పేద విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని బీసీ సంఘం జిల్లా నాయకులు దొగ్గలి శ్రీధర్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం పేద, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను అందించే కీలక సంక్షేమ పథకమని పేర్కొన్నారు. అయితే బకాయిలు పేరుకుపోవడంతో వేలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, విద్యా సంస్థలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా యని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారినా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల సమస్య మాత్రం పరిష్కారం కాక పోవడం విచారకరమన్నారు. గత ప్రభుత్వ హయాంలో విద్యార్థులు ఎదుర్కొన్న ఇబ్బందులే ప్రస్తుతం కూడా కొనసాగుతున్నాయని, విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా స్పందించాలని కోరారు. సందర్భంగా ఆయన ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న రూ.11,300 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని, బకాయిల పేరుతో విద్యార్థులపై ఫీజుల ఒత్తిడి, సర్టిఫికెట్ల నిలిపివేత వంటి చర్యలను అరికట్టాలని, ప్రతి విద్యా సంవత్సరంలో నిర్ణీత గడువులో నిధులు విడుదల చేసే శాశ్వత విధానాన్ని అమలు చేయాలని, విద్యార్థుల చదువుకు ఎలాంటి ఆటంకం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే బీసీ విద్యార్థి, యువజన, సామాజిక సంఘాలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ప్రజాస్వామ్యబద్ధమైన ఆందోళనలు చేపడతామని బీసీ సంఘం జిల్లా నాయకులు దొగ్గలి శ్రీధర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాదాసు సంజీవ్, వాయిల రాజ్‌కుమార్, కుసుంబ ఆదర్శ్, కూర శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రికల్ వర్కర్స్ సంఘ భవనానికి స్థలం కేటాయించాలని వినతి

**కరీంనగర్, జూలై 15 (ఎలగందల్ టైమ్స్):** కరీంనగర్ సెంట్రల్ ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంఘ నాయకులు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ మాజీ మేయర్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావును కలిసి సంఘ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘనాయకులు మాట్లాడుతూ, ప్రైవేట్ ఎలక్ట్రికల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సంఘాన్ని ఏర్పాటు చేసుకుని కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం సంఘ కార్యాలయాన్ని అద్దె భవనంలో నిర్వహిస్తుండటంతో సభ్యులే సొంతంగా అద్దెతో పాటు ఇతర ఖర్చులు భరిస్తున్నారని వివరించారు. పెరుగుతున్న అద్దె భారం దృష్ట్యా సొంత సంఘ భవనాన్ని నిర్మించుకోవాలని నిర్ణయించామని, అందుకు అవసరమైన స్థలాన్ని కేటాయించి కార్మికులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండిసంజయ్ కుమార్ మార్గదర్శకత్వంలో కరీంనగర్‌లోని వివిధ కార్మిక సంఘాల సౌకర్యార్థం నూతన కార్మిక భవన్ నిర్మాణానికి కృషి చేస్తున్నామని తెలిపారు. కార్మిక సంఘాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని భవన నిర్మాణానికి అవసరమైన స్థలం ఇప్పించేందుకు తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.కార్మికుల సంక్షేమమే తమ లక్ష్యమని పేర్కొన్న ఆయన, ఈపీఎఫ్, ఈఎస్ఐ వంటి కార్మికుల సమస్యల పరిష్కా రానికి కూడా అండగా ఉంటామని చెప్పారు. కార్మికులకు ఎలాంటి సమస్య ఎదురైనా తమను నేరుగా సంప్రదించాలని, వారి హక్కుల పరి రక్షణతో పాటు సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు దువ్వాసి రాజబాబు, ఉపాధ్యక్షుడు కయ్యం పాపయ్య, ప్రధాన కార్యదర్శి బషీర్ మహమ్మద్, సంయుక్త కార్యదర్శి పింగిలి మహేష్, ఖజాంచి కయ్యం నాగరాజు, కార్యవర్గ సభ్యులు పెండ్యాల అనిల్, ఒడ్డి, నాయిని గంగారెడ్డి పాల్గొన్నారు.



## అక్రమ డిప్యూటేషన్లపై చర్యలు తీసుకోవాలని

### అదనపు కలెక్టర్‌కు గిరిజన సంఘాల ఫిర్యాదు



**కరీంనగర్, జూలై 15 (ఎలగందల్ టైమ్స్):** గిరిజన సంక్షేమ శాఖలో కొంతమంది అధికారులు దాదాపు 30 సంవత్సరాలుగా పనిచేస్తూ, పదోన్నతులపై ఇతర జిల్లాలకు బదిలీ అయినప్పటికీ పైరవీలతో అక్రమ డిప్యూటేషన్‌లపై తిరిగి విధులు నిర్వహిస్తున్నారని ఆరోపిస్తూ గిరిజన సంఘాల ప్రతినిధులు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. శ్రీనివాస్ రెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖలో కొనసాగుతున్న అక్రమ డిప్యూటేషన్‌లను వెంటనే రద్దు చేసి, నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఫిర్యాదుపై స్పందించిన జిల్లా అదనపు కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి గారు గిరిజన సంక్షేమ శాఖలో కొనసాగుతున్న డిప్యూటేషన్‌లపై సమగ్ర విచారణ జరిపించి, నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అక్రమ డిప్యూటేషన్‌లను పూర్తిగా రద్దు చేసే వరకు గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కొనసాగిస్తామని సంఘాల ప్రతినిధులు తెలిపారు.

## ఎస్ఐఆర్‌లో పేర్లు నమోదు చేసుకుని ఓటు హక్కును కాపాడుకోవాలి:

### గడ్డి ప్రదీప్, భూక్యా తిరుపతి నాయక్

కరీంనగర్ నగరంలోని 14వ డివిజన్ పద్మానగర్ బస్తీ దవాఖాన చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు సవరణ (ఎస్ఐఆర్) సహాయ కేంద్రాన్ని 14వ డివిజన్ కార్పొరేటర్ గడ్డి ప్రదీప్, బీఆర్ఎస్ 14, 15వ డివిజన్ ఇన్‌చార్జి భూక్యా తిరుపతి నాయక్ ప్రారంభించారు. మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆదేశాల మేరకు ఓటరు నమోదు, సవరణల కోసం ఈ సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిర్దేశించిన గడువులోగా ప్రతి ఓటరు తమ పేరు నమోదు, సవరణ ప్రక్రియను పూర్తి చేసుకోవడం అత్యంత అవసరమని అన్నారు. ప్రస్తుతం డివిజన్‌లో 30 నుంచి 40 శాతం వరకు మాత్రమే ఓటరు సవరణ ప్రక్రియ పూర్తయిందని, జూలై 24లోపు మిగిలిన ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఆన్‌లైన్ సర్వర్లు సక్రమంగా పనిచేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అందుకే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో హెల్ప్ డెస్క్‌ల ద్వారా ఉచితంగా ఆఫ్‌లైన్ దరఖాస్తులు పూర్తి చేసే సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ ఓటు హక్కును భద్రపరుచుకోవాలని పిలుపునిచ్చారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొని తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, లేకుంటే ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రజాస్వామ్య హక్కు అని, అందరూ విధిగా దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ బీఎల్ఏలు శశిధర్, కిట్టు, వంకాయల రాజు, కళ్యాణ్, పరుశురాం, శ్రీనివాస్ రెడ్డి, రంగ, శీను, వినోద్‌తో పాటు ఆయా డివిజన్ల నాయకులు పాల్గొన్నారు.



# కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

- వినూత్న ఆలోచనలు, ఆవిష్కరణలకు ప్రోత్సాహం
- ఎఫ్‌డీఆర్ సైన్స్ సెంటర్ ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు



**కరీంనగర్, జూలై 15 (ఎలగందల్ టైమ్స్):** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని... ఆ దిశగా చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యమిస్తూ... విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకతను పెంపొందించేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అల్వాల్ జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ఫౌండేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఎఫ్‌డీఆర్) సహకారంతో ఏర్పాటు చేసిన ఎఫ్‌డీఆర్ సైన్స్ సెంటర్‌ను బుధవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ వినూత్న ఆలోచనలు, ఆవిష్కరణలకు ఊతమిచ్చేలా రాష్ట్రంలో సమగ్ర ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. కొత్త ఐడియాలను ఆవిష్కరణలుగా వాటిని సమాజానికి ఉపయోగపడే ఉత్పత్తులుగా తీర్చిదిద్దేందుకు టీ-హబ్, టీ-వర్క్స్, వీ-హబ్ ద్వారా అవసరమైన సహకారం అందిస్తున్నామన్నారు. నేటి ప్రపంచంలో అకడమిక్ డిగ్రీల కంటే కొత్త ఆలోచనలు, నైపుణ్యాలకు ఎక్కువ విలువఉందని సృజనాత్మకతే విజయానికి అసలైన పునాది అని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. సైన్స్ అంటే ప్రశ్నించడం, కారణాలను అన్వేషించడమేనని మన చుట్టూఉన్న సమస్యలను శాస్త్రీయ దృక్పథంతో పరిశీలించి, వాటికి పరిష్కారాలు కనుగొనేందుకు ప్రయత్నించాలని వారికి సూచించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ తరహా సైన్స్ సెంటర్లను ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని ఎఫ్‌డీఆర్ సంస్థ ప్రతినిధులను మంత్రి శ్రీధర్ బాబు కోరారు. ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీలు ఈటెల రాజేందర్, విజయేంద్ర ప్రసాద్, ఎఫ్‌డీఆర్ జనరల్ సెక్రటరీ జయప్రకాశ్ నారాయణ్ తదితరులు పాల్గొన్నారు.

## సివిల్స్2027 ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

తెలంగాణ వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సివిల్స్2027 (ప్రిలిమ్స్.కమ్.మెయిన్స్) ఉచిత శిక్షణకు అర్హులైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, ఈబీసీ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ జిల్లా డైరెక్టర్ డాక్టర్ ఎం. రవి కుమార్ తెలిపారు. జూలై 17 నుంచి ఆగస్టు 7 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తారని, పూర్తి వివరాలు www.tgbcstudycircles.cgg.gov.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

### కొలువుల కొట్లాట మహాధర్నాకు

# కరీంనగర్ నుంచి తరలిన సీపీఎం శ్రేణులు



**కరీంనగర్, జూలై 15 (ఎలగందల్ టైమ్స్):** హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్ లో సీపీఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన "కొలువుల కొట్లాట" మహాధర్నాకు కరీంనగర్ జిల్లా నుంచి సీపీఎం నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి పార్టీ జెండా ఊపి బృందాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మిల్కూరి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీచేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, నిరుద్యోగులకు నెలకు భృతి అందిస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదన్నారు. ఉద్యోగాల కోసం పోరాటం చేస్తున్న నిరుద్యోగులపై అక్రమ కేసులు నమోదుచేయడం సరికాదని పేర్కొన్నారు. వయోపరిమితి దాటిపోతున్న అభ్యర్థుల ఆందోళనను ప్రభుత్వం అర్థం చేసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని, కేంద్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు విడుదల చేయడంతో పాటు పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న 20 వేల పోస్టులు, డీఎస్సీ, గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4తో పాటు అన్ని ప్రభుత్వ శాఖల్లోని ఖాళీలను భర్తీచేయాలని కోరారు. అలాగే నిరుద్యోగులకు ఉద్యోగాలు లభించే వరకు నెలకు రూ.5వేల నిరుద్యోగ భృతి అందించాలని, పారదర్శకంగా ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్ హామీలు, రాజీవ్ యువ వికాస్ పథకాన్ని వెంటనే అమలు చేయాలని, బ్యాక్‌లాగ్ పోస్టులన్నింటినీ భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు డి. నరేష్ పటేల్, నాయకులు సురేష్, పుల్లెల మల్లయ్య, కే. అరవింద్, తిప్పారపు రోహిత్, ఆకాష్, రాజ్‌కుమార్, వినయ్, భూమేష్, సందేశ్, విష్ణు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.



## దుర్గాభవానీకి పుదీనా మాలల అలంకరణ

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్ నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో జరుగుతున్న ఆషాడమాసం శాఖాంబరీ ఉత్సవాలలో భాగంగా తొలి రోజైనా బుధవారం శ్రీదుర్గాభవానీ అమ్మవారిని పుదీనా మాలలతో అలంకరించారు. అమ్మవారికి ఆలయ ప్రధానార్చకులు పవనకష్ణ శర్మ విశేష హారతులు, ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ఓడిబియ్యం, చీరెసారె సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి సభ్యులతోపాటు భక్తులు పాల్గొన్నారు.




## సైకాలజిస్ట్‌ల పాత్ర కీలకం

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** మారుతున్న ప్రస్తుత పరిస్థితులలో రోజురోజుకు పెరుగుతున్న ఒత్తిడిని తట్టుకోలేక చాలామంది డిప్రెషన్ కు గురవుతున్నారని తద్వారా ఎమోషనల్ బ్యాలెన్స్ ను కోల్పోవడం తో భావోద్వేగ సమతుల్యత దెబ్బతిని తమ భావాలను అదుపులో ఉంచుకో లేకపోతున్నారని , జీవితంలో కలిగే ఒడిదుడుకులను సమతుల్యం చేయడానికి క్వాలిఫైడ్ సైకాలజిస్ట్ లు తోడ్పాటు ను అందిస్తారని రానున్న రోజుల్లో వీరి యొక్క అవసరం మన దేశంలో ఎక్కువగా ఉంటుందని అడ్వాన్సడ్ సైకాలజికల్ సర్వీసెస్ అసోసియేషన్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రముఖ సైకాలజిస్ట్ డీజీ నాగేశ్వర్ గాలిపల్లి అన్నారు..స్థానిక రేకుర్తి లోని డ్రీమ్ డిఫెన్స్ అకాడమీలో నిర్వహించిన జాతీయ సైకాలజిస్ట్ ల ప్రశంస దినోత్సవ వేడుకలలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డ్రీమ్ విద్యా సంస్థ ల చైర్మన్ వెంకట్ రెడ్డి, ఏ పి ఏ ఇండియా వైస్ ప్రెసిడెంట్ కూచనపల్లి సోమ శేఖర్ బాబు, బొల్లంపల్లి సత్య ప్రకాష్, అనురాధ, అలివేణి, శారద, శ్రీదేవి రెడ్డి, శ్రీనివాస్, ప్రిన్సిపాల్ పేరాల రాజు, శ్రీనివాస్ రెడ్డి, అధ్యాపక సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ఆక్రమణల తొలగింపు

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్ నగరంలోని ప్రగతి నగర్ రోడ్ నంబర్-3లో ప్రజావాణిలో అందిన ఫిర్యాదులు, ప్రభుత్వ ఆదేశాల మేరకు రోడ్డును ఆక్రమించి నిర్మించిన



కట్టడాలను అధికారులు బుధవారం తొలగించారు. డిజాస్టర్ టాస్క్ ఫోర్స్ (డీటీఎఫ్) ఆధ్వర్యంలో చేపట్టిన ఈ చర్యల్లో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఏసీపీ వేణు, టీపీఎస్ తేజస్విని, శ్రావణి, టీపీడీవోలు, టాస్క్ ఫోర్స్ సిబ్బంది పాల్గొని ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## యువత కోసం పటేల్ జెన్-జెడ్

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం సందర్భంగా మున్నూరుకాపు యువతకు ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు, మార్గదర్శకత్వం, ఆన్‌లైన్ శిక్షణ, అధ్యయన సామగ్రి అందించే లక్ష్యంతో 'పటేల్ జెన్-జెడ్' డిజిటల్ వేదికను ప్రారంభించారు. వెబ్‌సైట్‌ను ప్రముఖ పారిశ్రామికవేత్త రజనీకాంత్ సంగాని ఆవిష్కరించగా, మొబైల్ అనువర్తనం, మిస్డ్ కాల్ నమోదు కార్యక్రమాన్ని రుద్ర సంతోష్ కుమార్ ప్రారంభించారు. త్వరలో ప్రతిభా పరీక్ష నిర్వహించి ఎంపికైన విద్యార్థులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఉచిత ఆన్‌లైన్ శిక్షణ అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ చక్రవర్తి, శ్రీనివాస్ గజ్జల, శశాంక్ పసుపులేటి, మహేష్, సతీష్ బాబు దేగల, రవి పటేల్ తదితరులు పాల్గొన్నారు.





## మంచినీటి రిజర్వాయర్ పరిశీలన

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్ నగర ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా నగరపాలక సంస్థ నిరంతరం పనిచేస్తోందని కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తెలిపారు. బుధవారం నగరంలోని కోర్టు మంచినీటి రిజర్వాయర్‌ను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి సందర్శించి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. రిజర్వాయర్ పరిధిలోని ఏఈ కార్యాలయంపై నిర్మిస్తున్న రెండో అంతస్తు పనులను తనిఖీ చేసి, మిగిలిన పనులను త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మంచినీటి సంపు, మోటారు పంపుల పనితీరును పరిశీలించి, నగరంలోని వివిధ ప్రాంతాలకు తాగునీటి సరఫరా వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రిజర్వాయర్ పరిసరాల్లో పెరిగిన కలుపు మొక్కలను వెంటనే తొలగించి పరిశుభ్రతను కాపాడాలని సిబ్బందికి సూచించారు. అలాగే సంపు, మోటారు పంపుల షెడ్డు పరిసరాల్లో సిమెంట్ ఫ్లోరింగ్ పనులు చేపట్టాలని, నగరపాలక సంస్థకు చెందిన మంచినీటి ట్యాంకర్లు, ఇతర వాహనాల కోసం ప్రత్యేక షెడ్డు నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేసి పనులు ప్రారంభించాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో ఏఈ సతీష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ పరశు రాములు, రిజర్వాయర్ సిబ్బంది పాల్గొన్నారు.




## త్వరలో అందుబాటులోకి జిల్లా గ్రంథాలయం

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** పోటీ పరిక్షల అభ్యర్థులు, పాఠకుల సౌకర్యార్థం అత్యాధుని హంగులతో నిర్మాణం చేసిన డిజిటల్ గ్రంథాలయాన్ని త్వరగా వినియోగంలోకి తెస్తామని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ తెలిపారు. కరీంనగర్ నగరంలో స్మార్ట్ సిటీ నిధులతో నిర్మాణం చేసిన నూతన జిల్లా గ్రంథాలయ భవనాన్ని బుధవారం నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ సందర్శించారు. గ్రంథాలయ భవనంలోని చివరి దశ పనులతో పాటు... పేయింటింగ్, రేయిలింగ్ ఇతర అభివృద్ధి పనులను తనిఖీ చేసి పరిశీలించారు. గ్రంథాలయంలో కావల్సిన వసతి సౌకర్యాలు ఏర్పాటు చేసి... చివరి దశ పనులను త్వరగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.. విద్యార్థులు, నిరుద్యోగ అభ్యర్థులు, పాఠకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా లైబ్రరీలో అన్ని రకాల వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. చదువుకోవడానికి అనుకూలంగా ఉండేలా నాణ్యమైన ఫర్నిచర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. చివరి దశ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి, డిజిటల్ లైబ్రరీని వీలైనంత త్వరగా ప్రజల వినియోగంలోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. జిల్లా గ్రంథాలయ భవన ప్రారంభోత్సవానికి సంబంధించి తగిన ఏర్పాటు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

### మహిళా శిశు సంక్షేమ శాఖ

## అవినీతిపై విచారణ

**కలెక్టర్‌ను కోరిన బండి శ్రీనివాస్**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్ జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖలో అవినీతి, అక్రమాలు, ప్రజా నిధుల దుర్వినియోగంపై సమగ్ర, స్వతంత్ర విచారణ జరిపించాలని భారతీయ నవజీవన్ పార్టీ (బీఎన్‌జేపీ) జాతీయ అధ్యక్షుడు బండి శ్రీనివాస్ శ్రీసన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని, జిల్లా యంత్రాంగాన్ని కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు.



అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఇటీవల మహిళా, శిశు సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఒక ఉద్యోగి లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడిన ఘటన కార్యాలయంలో వ్యవస్థాగత అవినీతికి నిదర్శనమని ఆరోపించారు. ఇంతటి పరిణామం జరిగినప్పటికీ జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారిణి సరస్వతి స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. ఈ వ్యవహారాన్ని ఒక్క ఉద్యోగి వ్యక్తిగత అవినీతిగా కాకుండా, సంబంధిత అధికారుల పాత్రపై కూడా లోతైన విచారణ జరపాలని డిమాండ్ చేశారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల సంక్షేమానికి సంబంధించిన నిధుల్లో అవినీతి జరిగితే అది అత్యంత తీవ్రమైన అంశమని పేర్కొన్న ఆయన, బాధ్యులపై చర్యలు తీసుకుని శాఖలో పూర్తిస్థాయి పారదర్శకత నెలకొనే వరకు భారతీయ నవజీవన్ పార్టీ తన పోరాటాన్ని కొనసాగిస్తుందని హెచ్చరించారు.

## జూదం స్థావరంపై పోలీసుల దాడి

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని గంగాధర మండలం ఎల్లమ్మ తొవ్వ వద్ద నిర్వహిస్తున్న జూద స్థావరంపై పోలీసులు బుధవారం ఆకస్మికంగా దాడి నిర్వహించారు. ఈ దాడిలో ఆరుగురు జూదరులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.52,380 నగదుతో పాటు 5 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు చేపట్టిన ఈ దాడిలో నిందితులను అరెస్ట్ చేసి, వారిపై తెలంగాణ గేమింగ్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ దాడిని ఆర్ఎస్ఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో కానిస్టేబుళ్లు వెంకట్, తిరుపతి, రాజయ్య సమన్వయంతో నిర్వహించారు. కమిషనరేట్ పరిధిలో అక్రమ కార్యకలాపాలపై నిరంతరం కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు హెచ్చరించారు.

## బొమ్మకల్ పాఠశాలలో భవిత సెంటర్ ప్రారంభం

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్ నగరంలోని బొమ్మకల్ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన భవిత సెంటర్ను జిల్లా విద్యాధికారి ఎన్. ప్రశాంత్ రెడ్డి ప్రారంభించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు మెరుగైన విద్యా సేవలు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని ఆయన పరిశీలించి, విద్యార్థులకు అందించాల్సిన సేవలపై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమాన్ని సమగ్ర విద్య ఐఈ కోఆర్డినేటర్ డి. శ్రీనివాస్ సమన్వయంతో నిర్వహించారు. కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి అశోక్ రెడ్డి, బొమ్మకల్ కార్పొరేటర్ వెంకటేష్, మండల విద్యాధికారి వాసవి, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు రత్నాకర్ రావు, బొమ్మకల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, గీత, భవిత సెంటర్ శిక్షకురాలు శ్రీలత, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



